# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 02 ఫిబ్రవరి 2025

Digital Edition




## ఆప్ ఓడిపోతే పథకాలు అన్నీ బంద్ అవుతాయి

ప్రజా గొంతుక డెస్క్ మరికొన్ని రోజుల్లో దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో ఆప్ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ భాజపా మద్దతుదారులను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.దిల్లీలో తమ పార్టీ ఓడిపోతే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు మూతపడతాయన్నారు. ఈమేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు.'నేడు భాజపా మద్దతుదారులతో ముఖ్యమైన విషయాలు మాట్లాడాలనుకుంటున్నా. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఓ అభిమానిని కలిశాను. అప్పుడు ఆయన ఈ ఎన్నికల్లో మీరు ఓడిపోతే.. అని నన్ను ప్రశ్నించారు. దానికి సమాధానం మీరూ తెలుసుకోవాలి. దిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోతే.. ఉచిత కరెంటు, నీరు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు అన్నీ ఆగిపోతాయి. భాజపా వీటన్నింటిని ఆపేస్తుంది



## రహస్య భేటీ వార్తలపై స్పందించిన ప్రభుత్వ విప్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ వార్తలపై ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించారు.దీనిపై సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేసిన ఆయన.. తనపై దుష్ప్రచారం పట్ల ఏసీపీ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా లో కొందరు వ్యక్తులు తనపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ.. తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. అలాగే తాను ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నానని, తనకు ప్రజల నుండి వస్తున్న మద్దతును జీర్ణించుకోలేక కొన్ని శక్తులు పని కట్టుకొని ప్రభుత్వ పెద్దలకు వ్యతిరేకంగా వార్తలను ప్రచారం చేస్తున్నారని చెప్పారు.



## దమ్ముంటే కొడంగల్ రా

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ కి దమ్ముంటే లగచర్ల రావాలని డిమాండ్ చేసారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మీరు రాలేరు.. నేనే కొడంగల్‌కి వస్తా అని సవాల్ చేసారు.రేవంత్‌కి దమ్ముంటే పోలీసులతో అడ్డుకోవద్దని డిమాండ్ చేసారు. కొడంగల్ వస్తాం, మీ సంగతి ఏంటో చూస్తామని హెచ్చరించారు. హామీలిచ్చి మాటతప్పితే నిలదీయాలన్నారు కేటీఆర్. వందశాతం రుణమాఫీ అయినట్టు నిరూపిస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేశాను అన్నారు.నా సవాల్‌కి రేవంత్ నుంచి స్పందన లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన రైతుబంధు పైసలు బీఆర్ఎస్ కూడబెట్టినవే అన్నారు. రేవంత్ సర్కార్ ఒక్క రూపాయి రైతుబంధు ఇవ్వలేదన్నారు. వానాకాలం రైతుబంధు కూడా రేవంత్ బాకీ పడ్డారని ఎన్నికలు ఉన్నాయి కాబట్టే రైతుబంధు డ్రామా అని మండిపడ్డారు కేటీఆర్.

## గద్దర్ ను అవమానించింది కాంగ్రెస్సే

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ ఆఫీసున్న వీధి పేరును ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరిట మారుస్తానని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్‌అయ్యారు.ఆయన్ను జీవితాంతం అవమానించింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 'పద్మ అవార్డు ఇవ్వనందుకు ఓ వీధి పేరు మారుస్తానని ముఖ్యమంత్రి అనడం చూస్తుంటే నవ్వొస్తోంది. ఇది పిల్లల ఆటనా?ప్రజాస్వామ్యంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టిన ఓ వ్యక్తి ఈ స్థాయిలో వ్యవహరించడం కరెక్టేనా? గద్దర్ ఏంటో తెలంగాణ ప్రజలందరికీ తెలుసు. కానీ ఆయనపై ఉపా కేసులు పెట్టింది, అవమా నించింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అదే పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసం, ఆయన్ను గౌరవించినట్లు నటిస్తోంది.



## త్వరలోనే తగ్గనున్న వీటి ధరలు

ప్రజా గొంతుక డెస్క్ బడ్జెట్‌లో కస్టమ్స్ డ్యూటీ తగ్గిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఫలితంగా భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు త్వరలోనే తగ్గనున్నాయి.దీంతో మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరగనుంది. ఈ మేరకు కేంద్రం కస్టమ్స్ డ్యూటీని తగ్గించినట్లు తెలుస్తోంది.ధరలు తగ్గేవాటిలో మొబైల్ ఫోన్స్, ఈవీ బ్యాటరీస్, మెరైన్ ప్రొడక్స్, ఎల్ఈడీ లైట్స్, వెట్ బ్లూ లెదర్, ఓపెన్ సెల్, 36 లైఫ్ సేవింగ్ డ్రగ్స్, మెడిసిన్స్ , ఫ్రొజెన్ ఫిష్ పేస్ట్ (సురిమి), కారియర్ గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు, 25 రకాల క్రిటికల్ మినరల్స్, జింక్, లిథియం అయాన్ బ్యాటరీస్క్రాప్ మొదలగునవి. ఇక ధరలు పెరిగే వాటిలో ప్లాట్ ఫ్యానెల్ డిస్ ప్లే, నిటెడ్ ఫ్యాబ్రిక్స్ (అల్లిన దుస్తులు) ఉన్నాయి





## కుంభమేళా నుంచి అయోధ్యకు జనప్రవాహం

ప్రజా గొంతుక డెస్క్ యూపీలోని ?ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు జనం పోటెత్తుతున్నారు. వీరిలోని చాలామంది అయోధ్యకు చేరుకుని, బాలరాముణ్ణి దర్శించుకుంటున్నారు.దీంతో అయోధ్యలోనూ జనప్రవాహం కనిపిస్తోంది. కుంభమేళా ప్రారంభమైనది మొదలు ప్రతిరోజూ రెండున్నర నుండి మూడు లక్షల మంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. దీంతో గరిష్ట సంఖ్యలో భక్తులు రాంలల్లాను దర్శనం చేసుకునేందుకు వీలుగా ఆలయాన్ని ప్రతిరోజూ 18 గంటల పాటు తెరిచి ఉంచుతున్నారు.ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు భక్తులకు శ్రీరాముణ్ణి దర్శించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అయితే ఆలయానికి భక్తులు పోటెత్తుతుండటంతో కొన్ని నిర్మాణ పనులు నిలిచిపోయాయి.



## అప్పుడే ఉక్కపోత మొదలు...

ప్రజా గొంతుక డెస్క్ వేసవి కాలం' అంటే ఏప్రిల్, మే నెలలనిటక్కునచెప్పేస్తారు.కానీ, వాతావరణ మార్పుల కారణంగా జనవరి, ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వేసవి ముందుగానే వచ్చేసిందా అనే భావన కలుగుతోంది. ఏటా ఉష్ణోగ్రతల్లో రికార్డు స్థాయి పెరుగుదల నమోదవుతోంది. గత శతాబ్ద కాలంలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైంది. 2025 కూడా అదే మాదిరిగా ఉంటుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.2023లో ఆరు నెలలు, 2024లో ఏడాది పొడవునా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.1901 నుంచి సేకరిస్తున్న సమాచారం ప్రకారం.. 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ఉష్ణోగ్రత సగటున 0.65 డిగ్రీలు పెరిగింది.గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కంటే 0.37 డిగ్రీలు పెరిగింది.

## కమల్‌హాసన్ కంటే పవన్ గొప్ప నటుడేం కాదు

ప్రజా గొంతుక డెస్క్ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కొంపలోని సమస్యలను పక్కన పెట్టి సినిమా వాళ్ల వెంట పోతారని%ా%. వాళ్లు సినిమాల్లో మాత్రమే హీరోలు..రియల్ లైఫ్‌లో కాదని వివాదస్పద వ్యాఖ్యలు చేశారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. కమల్‌హాసన్ కంటే పవన్ కల్యాణ్ గొప్ప నటుడేం కాదని చురకలు అంటించారు.కమల్‌హాసన్ ఎన్నికల్లో ఓడిపోయాడు. చిరంజీవి రెండు చోట్ల పోటీ చేసి.. ఒక్క చోటే గెలిచాడన్నారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. బాలకృష్ణ హిందూపురం కాబట్టి 3 సార్లు గెలిచాడని ఎద్దేవా చేశారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. రాజకీయ ఒత్తిడి వల్లే విజయసాయిరెడ్డి రాజీనామా చేశాడని%ా% కాకినాడ పోర్టు వ్యవహారంలో కేసులు చుట్టుముట్టడంతో విజయసాయిరెడ్డి ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు అన్నారు.పార్టీ ఆఫీసులపై, ఇళ్లపై దాడి చేయడం ముమ్మాటికి తప్పే అని ఫైర్ అయ్యారు కేతిరెడ్డి. ఇలా చేయడం బ్యాడ్ కల్చర్ నేర్పించడమే అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు బూమ్ రాంగ్ అయ్యాయని చెప్పారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి. లిక్కర్, ఇసుక పాలసీలు దెబ్బకొట్టాయని ఆగ్రహించారు.



# బిడ్డా నరేందర్ నువ్వు లేని లోటు ఎవరు తీర్చలేరు,నువ్వు లేని లోటు మాకు కనిపిస్తుంది

మాకు గూడు ఇచ్చి గుండె నిండా మనస్సు తో కడుపు నిండా అన్నంపెట్టి కడుపునా పెట్టుకొని చూసుకున్నావ్ మళ్ళీ వస్తావ్ మళ్ళీ నిన్ను గెలిపించుకుంటాం నువ్వు జాగ్రత్తగా వుండు చాలు బిడ్డా నీ గెలుపు మేము చూసుకుంటాం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)





గిరిప్రసాద్ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పరామర్శ కోసం వెళ్ళుతుండగా మార్గం మధ్యలో మహిళా కార్మికులు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాహనం అపి మహిళలు అందరూ కలిసి ముచ్చటించారు.బిడ్డ బాగున్నావా!నువ్వు వున్నపుడు నీ విలువ తెలియలేదు ఇప్పుడు మేము చాలా గోస పడుతున్నాం.మా కడుపులో ఆపద పేదింటి కార్మికుడివి కాబట్టి నువ్వు మా బాధ తెలుసుకొని మా గుడిసె వాసులకు గూడు ఇచ్చి గుండె నిండా ప్రేమతో కడుపు నిండా అన్నం పెట్టి నీకడుపులో పెట్టుకొని చేసుకున్నావ్ కాని ఇప్పుడు నువ్వు లేని లోటు ఎవ్వరు తీర్చలేకపోతున్నారు.మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు ఏది ఏమైనా మంచి చేసావ్ బిడ్డా మళ్ళీ నిన్ను మేము కడుపునా పెట్టుకొని గెలిపించుకుంటాం.నువ్వు జాగ్రత్తగా వుండు చాలు బిడ్డా నీ గెలుపు మేము చూసుకుంటాం అని మహిళలు అందరూ కలిసి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో సంతోషం పంచుకున్నారు.

# హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి


బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్ ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):




ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్ మాట్లాడుతూ.....రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ,పూర్తి కాలేదని,రైతుబంధు పథకం ద్వారా కొందరి రైతులకు వేసి మిగిలిన రైతులకు అన్యాయం చేసింది అన్నారు.మహిళలకు ఇస్తామన్న నెలకు రూ.2500 వందలు,వివాహం చేసుకున్న యువతీలకు తులం బంగారం,దళితులకు దళిత బంధు లేదు,బీసీలకు బీసీ బందు లేదు,వృద్ధులకు 4000 పెన్షన్ ఏటు పోయిందని విమర్శించారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని యావత్ ప్రజానీకాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పోలేపాక భాస్కర్,మంద సతీష్,మైదం బాలు,మంద తిలక్,బొల్లం సంజీవ,మైదం వంశీ,మైదం అరవింద్,ఎండి అజారుద్దీన్,కోట యాదగిరి(ఆర్ఎంపి)ఫకీర్,కారు శ్రీపాల్,39 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రె చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించిన పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల శనివారం





పట్టణంలోని 28 వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో పద్మశాలీల ఆరాధ్య దైవం ఋషి సంస్కృతి అయినా శ్రీ భక్త మార్కండేయ మహాఋషి జయంతిని పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. శ్రీ భక్త మార్కండేయుని చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయుని ఆశీస్సులతో పద్మశాలీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని,రాజకీయాలకు అతీతంగా పద్మశాలీలు ఏకమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కొరకై పోరాడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు జిల్లా బిసి జేఏసీ నాయకుడు శ్రీ భక్త మార్కండేయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య పద్మశాలి సంఘం నాయకుడు బిసి జేఏసీ జిల్లా నాయకుడు వద్దేపల్లి మనోహర్ ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడిచర్ల రాజేశం,జైంట్ సెక్రెటరీ అంకం చంద్రయ్య, నాయకులు కే శేఖర్,బూర్ల దామోదర్,మామిడాల సత్యనారాయణ,వి నరసింగరావు,బిసి సంఘాల నాయకుడు గోపతి లక్ష్మణ్,బిల్ల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జై మార్కండేయ జై జై మార్కండేయ పద్మశాలీల ఐక్యత వర్ధిల్లాలి బీసీ సంఘాల నాయకులారా ఏకం కండి రాజ్యాధికారంలో మన వాటా కోసం పోరాటాలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు.

# గణేష్ ఆలయంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు

ఘనంగా నిర్వహించిన రామకృష్ణాపూర్ పద్మశాలి సంఘం

ప్రజా గొంతుకా న్యూస్ రామకృష్ణాపూర్ పట్టణంలో







శనివారం పద్మశాలి కుల దైవం మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు విజయ గణపతి దేవాలయంలో వేద పండితుల చేత స్వామివారి జన్మదిన వేడుకలు అభిషేకం ఘనంగా నిర్వహించినారు పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు వనం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించినారు పూజారి రాజేంద్రశర్మ ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి దంపతులు ఉపాధ్యక్షులు అక్క పెల్లి సమ్మయ్య దంపతులు స్టీరింగ్ కమిటీ చైర్మన్ బొద్దుల మల్లేష్ దంపతులు మామిడాల రవీందర్ రమాదేవి తదితర పుణ్య దంపతులు పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆడెపు కృష్ణ కుమార్ కోశాధికారి వేముల వెంకటేశం స్టీరింగ్ కమిటీ నాయకులు బూర సారంగపాణి , సాంబరి వెంకటస్వామి, ఆడెపు లక్ష్మణ్. వేముల హరిప్రసాద్ జి సంతోష్ వేముల అశోక్ సహాయ కార్యదర్శి రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు వద్నాల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి పినుమా గట్టయ్య, బండి మల్లేష్, తిరుపతి వనం యాదగిరి మాటేటి శ్రీనివాస్. రాధమ్మ, రాంపల్లి రాజయ్య చిదురాల రాజేందర్ పండ్ల సది మెరుగు బాలకృష్ణ వేముల పురుషోత్తం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు

# ఆపరేషన్ స్మైల్ -ఎక్స్టైఐ విడుతలో 40 మంది బాలకార్మికుల విముక్తి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -ఎక్స్టైఐ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -ఎక్స్టైఐ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ ఎక్స్టైఐ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

కమీషనరేట్ లో 88 మంది బాలలకు విముక్తి. రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-%ు×% కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం మంది - 14, మరియు 02 కేసులు నమోదు చేసి 04 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం మంది-74 మంది మరియు 01 కేసు నమోదు చేసి 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# ఇన్ కం టాక్స్ పేరుతో సింగరేణి కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నారు

హెచ్ ఎం ఎస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్




శనివారం ఆర్ కే పి ఓ సి గనిలో హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతిరాజిరెడ్డి మాట్లాడుతూ నేడుబడ్జెట్ డే సందర్భంగా ఇన్ కం టాక్స్ రద్దుకై హెచ్ఎంఎస్ యూనియన్ పక్షాన. డిమాండు చేస్తున్నామనీ ప్రకృతి కి విరుద్ధంగా భూఅంతర్భాగంలో సరైనగాలిలేక వెలుతురులేక ఎన్నో ఇబ్బందులనడుమ సింగరేణి పనిచేస్తున్నా ఐనా బొగ్గుగనికార్మికులను టాక్స్ నుండి మినహాయింపు ఇవ్వకపోవడం దారుణమన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. సింగరేణి కార్మికులు బోర్డర్లో సైనికులన్నాడు బొగ్గుగనికార్మికులకు ఆదాయపన్ను రద్దన్నాడు పదేళ్లు మభ్యపెట్టి అదేబొగ్గుగనికార్మికులు కన్నెర్లచేస్తే ఓడిపోయారు.మారిన ప్రభుత్వంలో కూడా మార్పులేదు ఇంకంటాక్స్ గురించి ఊసేలేదు ఈ సంవత్సరం కూడా కేంద్ర ఆదాయపన్నులో.ఆంకెలగారెడీయే మిగిలింది ఎంతమంది కార్మికులు 12 లక్షల లోపు ఆదాయం ఉన్నవారుంటారు.12.75 కు టాక్సుండదు కాని 13 ఉన్నా 75 వేల టాక్స్ పడుతుంది.13 లక్షల ఆదాయం దాటిన వారి టాక్సులో పెద్దమార్పేమీ ఉండదు 80% సింగరేణి కార్మకులకు ఇంకంటాక్స్ యధావిధిగానే ఉంటుంది. సింగరేణి కార్మికులందరినీ ఆదాయపన్నునుండి మినహాయించాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల 3 నెలల జీతాన్ని అన్యాయంగా లాక్కుంటున్నారని వారు మండిపడ్డారు. ఇకనైనా సింగరేణి కార్మికులంతా ఏకమై ఆదాయపన్నును.తరిమికొట్టాలని హెచ్ఎంఎస్ పిలుపునిస్తుందని వారు పేర్కొన్నారు.కనీసం కోల్ ఇండియాలోని అన్ని బొగ్గుసంస్థలవలే పెర్క్స్ మీద నైనా ఆదాయం పన్ను రద్దు చేయించడంపై గెలిశిన సంఘాలు సింగరేణిలో విఫలమైనాయని వారన్నారుసింగరేణి కార్మికులే ఏం పాపం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా సింగరేణిలో అన్నిసంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఇంకంటాక్స్ రద్దుకై తీవ్ర ఆంధోళనలు చేసి సింగరేణి కార్మికులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల చెమటరక్తాన్ని ముందు టాక్స్ రూపంలో తదుపరి జివిస్టీ రూపంలో రెండుసార్లు దాదాపు సగంకంటే ఎక్కువగా దోచుకోవడమేంటని వారు ఈ సందర్భంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి , నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరిరామస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రాజకీయ యుద్ధబేరికి పెద్ద ఎత్తున తరలిరావాలి

బిఆర్ఎస్ పార్టీ 41 డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



పిబ్రవరి 2 ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ప్రొపెసర్ జయ శంకర్ సార్ ప్రాంగణంలో నిర్వహించనున్న బిసి రాజకీయ యుద్ధబేరికి జిల్లా బిసి బంధువులు పెద్ద ఎత్తున తరలి రావాలని తుమ్మరపల్లి రమేష్ విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని అన్ని బీసీ సహకార సంఘాలు,మహిళలు,యువత అధిక సంఖ్యలో సభకు వచ్చి విజయవంతం చెయాలని తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలి బిసి సభ వరంగల్లో జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా భావిస్తూ ఒక సైనుకుడిలా సభ విజయవంతానికి ప్రయత్నం చేయాలనీ కోరారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మనకు ఆ సభ వేదిక ద్వారా పెద్దలు దిశ నిర్దేశం చేస్తారని ఆయన అన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి: శంభీపూర్ క్రిష్ణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్-గండిమైసమ్మ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతి రోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకెల్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కరించిదానికి కృషి చేస్తామన్నారు.

# నర్ర వెంకట్ రాములు కుటుంబసభ్యులనుపరామర్శించిన

ప్రజా గొంతు ఫిబ్రవరి 1 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ



మండల పరిధిలోని కమలపూర్ గ్రామానికి చెందిన నర్ర వెంకట్ రాములు మరణించిన విషయం తెలుసుకొని నేడు కామలపూర్ గ్రామంలోని వారి స్వగృహంలో నర్ర వెంకట్ రాములు భౌతిక కాయాన్ని నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ సర్పంచ్ సత్యం, జగన్, వెంకట్ రెడ్డి,మీడియా జిల్లా కన్వీనర్ నర్ర బాలు, ఉప సర్పంచ్ పద్మ యాదయ్య,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చరణ్,సంద గళ్ళ వీరయ్య,గురువయ్య, గిరి,నిరాజన్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ ఫిబ్రవరి 1 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బండారి శ్రావణి తండ్రి జంపయ్య కి 29,500 రూ" సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు శనివారం.అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం వెంకటపాపిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మండల సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య,సత్యనారాయణ, చిలుకూరి సత్తి రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య,మచ్చగిరి గుట్ట ధర్మకర్త అమరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సాయి,రవీందర్ మైసోళ్ళ యాదగిరి,కీర్తి రమేష్, మైసోళ్ళ వినోద్,వెంపటి మచ్చ గిరి, ఎదురుగట్ల రవి తదితరులు పాల్గొన్నారు

# భూపతిపూర్ లో పద్మశాలి భవనం లో ఘనంగా మార్కండేయుని జయంతి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భూపతిపూర్ గ్రామ పద్మశాలి సంఘ భవనం లో మార్కండేయుని జయంతిని సంఘ అధ్యక్షులు జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ మరియు మార్కండేయ యూత్ అధ్యక్షులు జక్కుల సాగర్ మాట్లాతు మార్కండేయునికి మరో పేరు సదాశివుడని సృష్టిలోని అంతటికి మూల కారణం శివుడు త్రిమూర్తులలో ఒకరు. బ్రహ్మ విష్ణ శక్తులకు ఉద్భవించడానికి మూలకారకుడు పరమశివుడు మహా కాలునిగా బ్రహ్మ విష్ణుతో సహా సమస్త సృష్టిని తనలో ఐక్యం చేసుకొని నూతన సృష్టి ఉద్భవింప చేసేవాడే మహా కాలుడు సదాశివు శివుడు అనగా ఆది అంతం లేనివాడు శివ అనగా సంస్కృతంలో శుభం, సౌమ్యం అని అర్థాలున్నాయి. ఈయన బ్రహ్మ విష్ణువు కోరిక మేరకు త్రిమూర్తులలో చివరివాడైన శంకరునిగా ఉద్భవించాడు శివుడు హిందువులు పూజించే దేవుళ్లలో ప్రథముడు కాబట్టి అత్యంత పుణ్య పవిత్ర గల దేవుడు మార్కండేయుని అని అన్నారు.. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు రవీందర్ మామిడాల నర్సయ్య భోగ సత్తయ్య లక్ష్మినారాయణ రమేష్ వెంకన్నలక్ష్మిరాజం మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు,

# రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో 5 సంవత్సరాల నుంచి ఎన్నో సమస్యలను అధిగమించి శ్రీమతి అనురాధ మరియు రమేష్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధారణతో రాయికల్ పట్టణ అభివృద్ధికి తోడ్పడ్డారాని ప్రతి కార్యకర్తలకు తోడుగా ఉన్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్ సంతోష్ మసూద్ మహేష్ జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు రాకేష్ నాయక్ షాకీర్ రాజీవ్ జలపతి గంగాధర్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు మరియు శివ కుమార్ మరియు సీనియర్ నాయకులు దివాకర్ మరియు వివిధ హెూదా లో ఉన్న నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంగి ఏలేందర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):






వరంగల్ తూర్పు శివనగర్ 35 డివిజన్లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సంఘీ ఏలేందర్ జన్మదిన సందర్భంగా కొడుకులు సాయి గణేష్,సన్నీ,సామాజిక విశ్లేషకులు "రచయిత" రెడ్డి రవీందర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం రెడ్డి రవీందర్ కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బాణసంచలు,టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ గ్యాదె నవీన్,మన సాక్షి గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ సంగి నాగేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలిపాక సీతయ్య,35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణికుంట్ల శివ కుమార్,41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్,రాచర్ల రాజేందర్,చారి,గాదె ప్రవీణ్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎమ్మెల్యే విజయ రమణారావు శనివారం రోజున ఎలిగేడు మండలం నర్సాపూర్, ధూళికట్ట, నారాయణ పల్లి, ఎలిగేడు, బరహన్మియాపేట గ్రామాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సందర్శించారు అనంతరం గ్రామాల్లోని ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకుని త్వరలోనే ప్రజల యొక్క సమస్యలను పరిష్కారం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర రెడ్డి దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచ్ లు సింధూజ, వేంకటేశ్వర రావు, వామన్ రావు పర్శరాములు గౌడ్ తిరుపతి గౌడ్ సుధాకర్ రెడ్డి, వేంకటేశ్వర రావు, రంగు శ్రీనివాస్, వెంకటేష్, పుల్లారావు, వేంకటేశ్వర రావు, రాజనర్సయ్య, భూమేష్, అమ్ముల రమేష్, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్: ఫిబ్రవరి:01



బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులులిడా.కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహన కార్యక్రమంప్రధాన కార్యదర్శి రవి నాయక్ ,రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి , రాష్ట్రలి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రపతిపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనంబోరింగ్","రబ్బరు స్టాంప్" అనే అహంకార వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడియేరాష్ట్రపతి హెూదాను కించపర్చడం, గిరిజన మహిళను అవమానించడం దారుణంగాంధీ కుటుంబం కాకుండా ఇతర వ్యక్తులు ఉన్నత పదవులు చేపడితే సహించలేరుగిరిజన మహిళను అవమానించడం బాధాకరంసోనియా వ్యాఖ్యలు భారతీయుల మనోభావాలను దెబ్బతీశాయికాంగ్రెస్ వైఖరిని మహిళా సమాజం, దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారుప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియా గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు

# మిర్యాలగూడ పట్టణంలో రవీంద్ర భారతి హై స్కూల్ లో అంతరిక్ష వ్యోమగామి కల్పనా చావ్లా వర్ధంతి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:మిర్యాలగూడ: ఫిబ్రవరి:01



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రవీంద్ర భారతి హై స్కూల్ లో అంతరిక్ష వ్యోమగామి కల్పనా చావ్లా వర్ధంతిజరిగింది, ఈ కార్యక్రమంలో క రస్పాండెంట్ కందుల మధుసూదన్ రెడ్డి, బీసీ జేఏసీ కోకన్వీనర్. చేగొండి మురళీ యాదవ్ మాట్లాడుతూ, అంతరిక్ష యానం చేసిన మొట్టమొదటి భారతీయ మహిళ అని, అలానే ఆమె ప్రదర్శించిన ధైర్య సాహసాలు, నేటి విద్యార్థుల అలవర్చుకోవాలని కోరారు, అలానే ఈరోజున ఫిబ్రవరి 1 , ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు రవి వెంకట్ రెడ్డి రామ్ రెడ్డి స్వరాజ్యం జ్యోతి సుమతి ఆసిఫ్, మరియు బీసీ సంఘం నాయకులు సత్య ప్రకాష్ నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు

# సిఎం ఆర్ ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్సీ కోటిరెడ్డి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:01



నల్లగొండ జిల్లా:బినాగార్జునసాగర్ నియోజకవర్గం.తిరుమలగిరి(సాగర్)మండలం,బోయగూడెం గ్రామం(అశోక్ నగర్)నందు...బిపెద్దవూర గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సతీష్ కు మంజూరైన 42000 రూపాయల విలువగల సి.యం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేసిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డినిరుపేద ప్రజలు,వైద్య ఖర్చుల నిమిత్తం...సి.యం.ఆర్.ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి,రమేష్,ఇసుక మల్లి,హరిబాబు,సీనియర్ నాయకులు పుల్లం రాజు,పోలేపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# దోషులను శిక్షించాలి

ఎమ్మెల్యే.వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే నాగరాజు

భువనగిరి ఫిబ్రవరి 1 ప్రజా గొంతుక.ప్రతినిధి



ఇటీవలన సూర్యాపేటలో పరువు హత్య జరిగిన మాల కులమున చెందిన బంటి కుటుంబాన్ని శనివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సూర్యాపేటలోని బాధిత కుటుంబాన్ని కలసి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు అలాగే ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మాల మహా నాయకులు హసేన్ రవి తదితరులు పాల్గొన్నారు

# నేను అని అగిపోకుండా మనం అంటూ నిస్సహాయులకు అండగా ఉండాలి  అమీర్అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:01



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం  మధారిగూడేం గ్రామనికి చెందిన  అమీర్అలీ  నిస్సహాయ స్థితిలో ఉండే వృద్దులకి  నిరాశ్రయులకూ తనవంతుగా సహాయం అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన అమీర్అలీ ఫౌండేషన్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న  పేద మధ్యతరగతి కుటుంబాలకు  ఆనారోగ్యం తో భాదపడుతున్న నిరుపేదలకి తన మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో  బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అభినందనీయం  అని మైనారిటీ నాయకులు  మజహార్ మొయినోద్దిన్  అన్నారు సేవ చేయ్యాలనే  దృడ సంకల్పంతో  పదిసంవత్సరాల నుండి తాను సహాయం చేయ్యడమే కాకుండా తన మిత్రులు శ్రేయోభిలాషులని సేవా మార్గంలో నడవాలని అమీర్అలీ చేసే ప్రయత్నం తో  ఎక్కువమందికి భవిష్యత్తు లో సహాయం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను  నావంతు సహయ సహకారం అమీర్అలీ ఫౌండేషన్ కి ఎల్లప్పుడూ ఉంటాయి అని  అన్వరుద్దిన్  అన్నారు అమీర్అలీ మాట్లాడుతూ  ఆత్మభిమానంతో పేద మధ్యతరగతి కుటుంబాలు పడే ఇబ్బంది  గమనించాను ఆ భగవంతునికి ఆశీస్సులతో నా వంతుగా నెల రోజులకి  సరిపడే  బియ్యం నిత్యావసర సరుకులు అందిస్తే  కొంతలో కొంత వారికి ఊరట లభిస్తుంది ఎవరికి వారు నేను మాత్రమే సహాయం చేయ్యగలనా నాకు అంత స్థోమత లేదు కద అనినిరుపేదలకి సహాయం అందించడం లో  వెనుకడుగు వెయ్యకూడదుమన లాంటి  సేవాదృకృతం తో ఉండే మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో  మనం చేసే చిరు సహాయం అయినా  సహాయం పొందిన వారి దృష్టిలో  మీ స్థానం మరువలేనిది  ఈ కార్యక్రమం లో  యూసుఫ్, గౌస్ బాబ , జాని , పాల్గొన్నారు



# జర్నలిస్ట్ కప్  క్రికెట్ టోర్నమెంట్ కి మణుగూరు మండల అధికారులను ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు

డి.ఎస్.పి  రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎస్సై ప్రసాద్ ,రంజిత్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫిబ్రవరి 3 తారీకున పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి జర్నలిస్ట్ కప్ 2024 -25 క్రికెట్ టోర్నమెంట్ కు  ఆహ్వానం తెలిపిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ యొక్క కార్యక్రమం సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు, సనప భరత్, కొంపెల్లి సంతోష్, సాయి, జగదీష్ ,సంతోష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పదిమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




10 ఎమ్మెల్యేల భేటీతో కాంగ్రెస్ పార్టీలో మొదలైన అలజడి.కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంత్రులతో భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి.మంత్రి పొంగులేటిపై  ఎమ్మెల్యేల  అసంతృప్తి.పాలేరు పర్యటనను రద్దు చేసుకొని మరీ హాజరు కానున్న మంత్రి  పొంగులేటి.,అధికారులు  ఎవరూ సమావేశానికి రావద్దని రేవంత్ రెడ్డి ఆదేశం.స్థానిక సంస్థలు,ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని అధిష్టానం ఆందోళన.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫాంహౌజ్‌లో భేటీ అయిన 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.10 ఎమ్మెల్యేల భేటీతో కాంగ్రెస్ పార్టీలో మొదలైన అలజడి.కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంత్రులతో భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి.మంత్రి పొంగులేటిపై ఎమ్మెల్యేల అసంతృప్తి.పాలేరు పర్యటనను రద్దు చేసుకొని మరీ హాజరు కానున్న మంత్రి పొంగులేటి.అధికారులు ఎవరూ సమావేశానికి రావద్దని రేవంత్ రెడ్డి ఆదేశం.స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని అధిష్టానం ఆందోళన.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫాంహౌజ్‌లో భేటీ అయిన 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.నాయిని రాజేందర్ రెడ్డి.భూపతి రెడ్డి.యెన్నం శ్రీనివాస్ రెడ్డి.మురళీ నాయక్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి.సంజీవ్ రెడ్డి.అనిరుధ్ రెడ్డి.లక్ష్మీకాంత్.దొంతి మాధవ్.బీర్ల ఐలయ్య

# పేదోడికి సాయం- దివ్యాంగురాలికి ఉద్యోగం

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా కిచ్చెన్న- కేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్



ఆపదొచ్చినా- అవసరమొచ్చినా- మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటున్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.రోజూ కార్యాలయానికి వందలాది మంది వివిధ పనుల కోసం వస్తుంటారు.. వెంటనే చకచక పనులు చేసి పెట్టే నైజం కేఎల్ఆర్ సొంతం.మహేశ్వరం మండల పర్యటనలో లక్ష్మారెడ్డి... కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచారు.ఈమధ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చనిపోయిన పోరండ్ల గ్రామానికి మదిలాపురం శ్రీనివాస్ కుటుంబాన్నిపరామర్శించారు.ఆర్థిక సహాయం చేయటమే కాకుండా... పిల్లల చదువుకు భరోసా, శ్రీనివాస్ ముదిరాజ్ భార్య లావణ్యకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు కేఎల్ఆర్.కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కిచ్చెన్నకు పోరండ్ల సహా నియోజకవర్గ క్యాడర్ కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు....కందుకూరు మండలం కేంద్రంలో ఓ దివ్యాంగురాలు... లక్ష్మారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించారు. ఎంకామ్, బీఎడ్ పూర్తి చేసిన ప్రేమలతకి తగిన ఉద్యోగం వచ్చేలా సంబంధిత వ్యవస్థలతో మాట్లాడాలని పీఏను ఆదేశించారు.

# హలో మాదిగ... ఛలో హైదరాబాద్....

వేల గొంతులు - లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ-ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ కట్ల రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



స్థానిక వరంగల్ జిల్లా కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్ వద్ద పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే “లక్షల డప్పులు - వేల గొంతులు” వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి  వరంగల్ జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు  “లక్షల డప్పులు - వేల గొంతులు”మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు జిల్లాలో ఉన్న ప్రతి మాదిగ బిడ్డలు పార్టీలకు అతీతంగా తరలిరావాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి మాదిగ దప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో... ఎం ఎస్ పి  జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ,మార్పీఎస్  జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ వరంగల్ మండల అధ్యక్షులు కవ్వంపెల్లి దేవి ప్రసాద్ మాదిగ,ఎమ్మార్పీఎస్  సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ,ఎం ఎస్ పి  గీసుగొండ మండల అధ్యక్షులు శ్యామ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఖిలా వరంగల్ మండల ఉపాధ్యక్షులు గొర్రె ప్రవీణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సంగెం మండల ప్రధాన కార్యదర్శి కోదూరి రాజు మాదిగ,చందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప్పల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లికట్ట గ్రామస్తులు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ సంఘం సభ్యులు హైదరాబాద్‌లోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నగారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణానికి మద్దతు,ఎల్లికట్ట గ్రామంలో నిర్మించ తలపెట్టిన చెన్నకేశవ స్వామి దేవాలయానికి సహకరించాలని గ్రామస్తులు కోరగా, ఉప్పల వెంకటేష్ అన్నగారు సానుకూలంగా స్పందించి తగిన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉప్పల వెంకటేష్  సైన్యం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు: దారమోని గణేష్,ఎల్లికట్ట గ్రామ పెద్దలు భీమయ్య,కేశవులు,కృష్ణ,సత్యనారాయణ,రవి,కుర్మయ్య,బాల చెన్నయ్య,ఆంజనేయులు,వేణు,చెన్నయ్య,శ్రీకాంత్,వెంకటయ్య,కృష్ణయ్య,రమేష్,వెంకటయ్య తదితరులుసేవా కార్యక్రమాలకు ఉప్పల వెంకటేష్,మద్దతుగ్రామ అభివృద్ధి, దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయాన్ని అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఉప్పల వెంకటేష్, పేర్కొన్నారు.గ్రామ ప్రజలు సామూహిక అభివృద్ధికి కృషి చేయాలని, సాంస్కృతిక,ఆధ్యాత్మిక పరంగా అభివృద్ధికి దేవాలయాలు కీలకమైనవి అని చెప్పారు.గ్రామస్తుల కృతజ్ఞతలుఈ సందర్భంగా ఎల్లికట్ట గ్రామస్తులు, చెన్నకేశవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన మద్దతుతో త్వరలోనే దేవాలయ నిర్మాణం ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అండగా నిలిచిన మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కల్వకుర్తి నియోజకవర్గం, వెల్దండ మండలం లో ఇటీవల మోటార్ సైకిల్ ప్రమాదానికి గురై గాయపడిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు సీనియర్ నాయకులు కర్ణకంటి వెంకటయ్య, బిట్టు మహేష్, మక్కపల్లి యాదగిరిలకు తక్షణ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి,5000 చొప్పున మొత్తం 15,000 సహాయం అందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహాయ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు.జంగిలి ఆనంద్,సిద్ధగోని రమేష్  గౌడ్,పూరి  రమేష్,కొమ్ము నాగయ్య,దారమోని గణేష్,బుచ్చిబాబు ఇతర బీఆర్ఎస్ నాయకులు,ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ఎటువంటి ఇబ్బందుల్లో ఉన్నా, వారి వెన్నంటే ఉంటామన్నారు.పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ సహాయం అందిస్తామన్నారు.గాయపడిన పార్టీ కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.సామాజిక సేవలో మరో ముందడుగు,ఈ ఘటన ద్వారా ఉప్పల వెంకటేష్, పార్టీ కార్యకర్తలకు %ద% కుటుంబాలకు అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు మరోసారి నిరూపితమైంది.

# తెలంగాణకు నయా పైస లేదు  పూర్తిగా అట్టర్ ప్లాఫ్ బడ్జెట్

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ  ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



శనివారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా చూపిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు బీజేపీ 10 పదేండ్ల  పాలనలో  జీడీపీ  అతి  కనిష్ఠంగా నమోదవుతోంది.మ్యానిఫ్యాక్చరింగ్ సెక్టార్ ను బూస్ట్ చేసే అంశాన్ని బడ్జెట్ లో విస్మరించారు.పిఎల్ఐ స్కీంలను ఎంప్లాయిస్ జనరేట్ తో అనుసంధానం చేస్తే బాగుండేది ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల హామీలో కేంద్రం విఫలమైంది.మోడి గ్యారంటీ ప్రకారం చుస్తే... 10 ఏండ్లలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు రావాలి.కానీ ప్రస్తుతం దేశంలో నిరుద్యోగ సమస్య  తీవ్ర  స్థాయికి  చేరింది  ఈ  నిరుద్యోగ సమస్యను.ఎలాపరిష్కరించాలనే అంశంపై ఆర్థిక మంత్రి ఫోకస్ చేస్తే బాగుండుసోదరులను  సంతోష  పెట్టేలా  బడ్జెట్  కేటాయింపులు చేశారుపాట్నాకు  ఒక  ఏయిర్  పోర్ట్  అంటూ  కేటాయింపుల్లో పొందుపరిచారుతెలంగాణ అప్పుల రీ స్ట్రక్చర్ పై సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సార్లు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం హై రేట్స్ కు లోన్లు ను తీసుకుందని, వీటి చెల్లింపుల్లో కేంద్ర మద్దతు కోరారుకానీ తెలంగాణ ప్రభుత్వం, సీఎం, కాంగ్రెస్ ఎంపీల విజ్ఞప్తులను కేంద్రం పూర్తి గా విస్మరించింది.ఈ బడ్జెట్ చూస్తే తెలంగాణ పై బీజేపీకి అసలు ప్రేమ లేదనే  విషయం  అర్థమైంది  అప్పుల  పాలైన  తెలంగాణకు  కేంద్ర సహకారం అందిస్తే... ఎంప్లాయిమెంట్, ఇతర రంగాల్లో గ్రోత్ ఉండేదిదళిత వర్గాల, బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కి స్పెషల్ ట్యాక్స్ కన్సెషన్స్ ఇస్తే బాగుండేది.ఈ ప్రభుత్వానికి దళితులు, బలహీన వర్గాలపై ప్రేమ లేదు.దళితులకు ట్యాక్స్ కన్సెషన్ పెట్టాలని కేంద్ర ఆర్థిక మంత్రిని డిమాండ్ చేస్తున్నాఇండస్ట్రీస్ పై ఒక స్పష్టమైన డైరెక్షన్ కేంద్రానికి లేదుఇన్వెస్ట్మెంట్ ఫండ్ పేరుతో చేతులు దులుపుకున్నారుడీఫ్ ఫేక్, ఇతర సంస్థల మాదిరిగా ఇండియాలోని ట్యాలెంట్ ను కేంద్రం ఉపయోగించుకోవడం లేదు అని విమర్శించారు

# ఆవాలతో మార్కండేయ స్వామి చిత్రం రామరాజు ప్రత్యేకత

ప్రజా గొంతుక గజ్వేల్



మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా మార్కండేయ స్వామి చిత్రాన్ని చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కండేయుడు అల్పాయుష్ కలవాడు. అనుక్షణం ఓంనమశ్శివాయః అనే పంచాక్షరీ మంత్రాన్ని పటించడం వల్ల మార్కండేయుడు దీర్ఘాయుష పొందారన్నారు.ప్రతి ఒక్కరూ ఓం నమశ్శివాయః పంచాక్షరీ మంత్రాన్ని పటించాలని కోరారు.



# కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం

రాష్ట్రపతి ద్రౌపది మురుముపై అనుచిత వ్యాఖ్యలు చేసినకాంగ్రెస్పార్టీని బొందపెడతాం..
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 1, క్లస్టర్ 2 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడివీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలోరాష్ట్రపతి ద్రౌపది మురము పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా బడంగ్పేట్ సర్కిల్లో సోనియాగాంధీ చిత్రపటాన్ని దహనం చేసిన బిజెపి నాయకులు. ఈసందర్భంగా.... బడంపేట్ బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపది మురము పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బిజెపి పార్టీ సంబంధించిన వ్యక్తులకు కాకుండా సమాజం మీద అవగాహన కలిగిన వ్యక్తులకు మూడు పర్యాయాలు రాష్ట్రపతి పదవి ముస్లిం వ్యక్తి అబ్దుల్ కలాం, దళిత వ్యక్తి రామనాథ్ కోవింద్, గిరిజన మహిళ అయిన ద్రౌపది మురములను రాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టి వారికి గౌరవ విచ్చి నా పార్టీగా నిరూపించుకుందని తెలిపారు. ఇటలీలో పుట్టిన సోనియాగాంధీ భారత దేశ సంస్కృతికి తూట్లు పొడిచి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంపన్న వర్గాలకు రాష్ట్రపతి పదవి కట్టబెట్టిన మీరు సంపన్న పార్టీగా నిరూపించుకున్నారు. బిజెపి పార్టీ, బిజెపి శ్రేణులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి , సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడిగూడ యాదగిరి, ఏనుగు రాంరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి,నిమ్మల శ్రీకాంత్ గౌడ్, చెరుకుపల్లి వెంకటరెడ్డి, వేణు గౌడ్, జగదీశ్వర్ రాజు, రేసు నరసింహారెడ్డి, శుర కర్ణ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, లాలా సందీప్, కుంటి భాస్కర్, ఇల్లెందుల సాయి సంతోష్, అంతడుపుల మహేందర్, గోపాల్, నరేందర్ చారి, దేశపాక జగన్, నరేష్, మహిళా మోర్చా నాయకురాలు పద్మజ, బాలమణి,బంగారురాజ్ కుమార్, శివరాం రెడ్డి, సైదులు, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, భరత్ ముదిరాజ్, మహేందర్, తిరుమలేష్, కిరణ్, సతీష్ నందా, ప్రవీణ్ గౌడ్, రాంబాబు, శేఖర్,తదితర బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# రోడ్లు,యుజిడి పనులకు శంకుస్థాపన

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ మిథిలా నగర్ ఆర్.కే లేఔట్ లోని విష్ణుప్రియ ఎన్క్లేవ్ లో సీసీ రోడ్, డ్రైనేజీ పూర్తిగా పాడవటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గతనెల సంప్రదించగా సమస్యపై స్పందించిన హన్మంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూపాయలు 12,00,000 డ్రైనేజీ నిర్మాణానికి రూపాయలు 63,00,000 మంజూరు చేయించారు.శనివారం ఆ కార్యక్రమాల ముఖ్య అతిథిగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎన్.ఎమ్.సీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి.లాయక్, ఖాజా, అజయ్, హరికృష్ణా రెడ్డి, సంతోష్, అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పుష్కర కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

వసంత పంచమి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని సరస్వతి దేవి ఆలయాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టాలి - శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ టెలిఫోన్ కాలనీలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలోనిర్వహిస్తున్నటువంటి పుష్కర కుంభాభిషేక మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆర్.కె.పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డితో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా... ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.... అందరికీ ముందస్తు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న వసంత పంచమి దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని సరస్వతీ దేవి ఆలయాలలో రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో వసంత పంచమి వేడుకల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కరుణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజి చేతుల మీదుగాకాంస్య పతకం అందుకున్నపోలీస్ కానిస్టేబుల్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి చేతి మీద అందుకున్న వంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి వంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) ఈత పోటీలలో కాంస్య పతకం సాధించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు మరియు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)




శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించినపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



స్వాతంత్ర సమరయోధుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు కీసరి ముత్తయ్య సతీమణి కీసరి ముత్తమ్మ ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా ముత్తమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుమారులు కీసరి నరేందర్, కీసరి వెంకటేశ్వర్లు గార్లను పరామర్శించి ఓదార్చిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, రాయపురం పెద్దరాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

ప్రజా గొంతుకు న్యూస్ నల్లబెల్లి

నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడోత్ సరిత- రవి గార్ల పుత్రిక బిందు - కిషోర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# 600 మంది రైతులకు లబ్ధి చేకూరే పైప్ లైను పనులకు గ్రీన్ సిగ్నల్

అధికారులతో మాట్లాడి రైతుల సమస్యకు వెంటనే పరిష్కారం
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో 600 మంది రైతులకు చెందిన సుమారు 3000 ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తానని లక్కారం గ్రామ ప్రజలకు హామీ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన లక్కారం గ్రామ రైతులకు పిల్లాయపల్లి కాలువ నుండి పైపులైను ఏర్పాటు చేసి లక్కారం గ్రామ శివారులోని లొద్దికుంటను నింపుతామని హామీ ఇచ్చారు.వెంటనే నీటిపారుదల అధికారులతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.పిలాయి పల్లి కాల నుండి పైప్లైన్ ద్వారా నీటి లిఫ్టు చేసి లొద్దికుంట ను నింపడం వల్ల మూడు గ్రామాల రైతుల బీడు భూములు సాగు చేసుకునే వెసులుబాటుతో పాటు ఈ కుంట నిలవడం వల్ల కట్టు కాలువ ద్వారా లక్కారం చెరువులోకి కూడా నీటిని మళ్ళించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాసర్ల శ్రీనివాస్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను తనిఖీ చేసి పలు రికార్డులను లైసెన్స్ బిల్ బుక్ లను రిజిస్టర్లను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు.అలాగే గత సంవత్సర ప్రస్తుత సంవత్సర సబ్సిడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు సంఘం పరిధిలో ఎరువుల విక్రయాలను కలెక్టర్ పరిశీలించి.ఎరువుల విక్రయం విషయంలో సంఘాలు నియమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా సంఘాల కార్యదర్శుల కు మండల వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు.కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సిహెచ్ఓ మనోజ్ కుమార్ ఎమ్మార్వో ,ఏ. ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట లో మాదిగ డప్పుల మహా ప్రదర్శన



**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

తెలంగాణ రాష్టంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 7న ఎల్బీస్టేడియం వద్ద జరిగే "లక్ష డప్పులు వేల గొంతులు" ప్రదర్శన లో మాదిగలు.. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు,ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎంజెఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా కొన్ని డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ కు కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు.అంతకు ముందు జరిగిన ర్యాలీ లో చాలా మంది నియోజకవర్గ ముఖ్యులుపాల్గొన్నారు

లఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం భరిగల ( డప్పు ) రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, నియోజకవర్గ సీనియర్ జర్నలిస్ట్ కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ , జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి.గణేష్, %శ్రీ%నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగాల ఆనంద్, డి.రమేష్, ఎన్ రవీందర్, నత్తి స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి,అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్, అనిల్, చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఘన స్వాగతం పలికిన జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)





శనివారం రోజు జిల్లా ఎస్పి కార్యాలయంలో పథకాలు సాదించిన క్రీడాకారులకు ఘనంగా సన్మాన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లా పోలీసులు రికార్డు సృష్టించారు. ఈ క్రీడలో మెదక్ జిల్లా పోలీసులు ఏకంగా 8 పతకాలను సాధించారు. ఇందులో 1 బంగారు పతకంతో పాటు 2 రజితలు , 5 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. కానిస్టేబుల్ రాజాశేకర్ టేబల్ టెన్నిస్ డబుల్స్ లో బంగారు పథకం మరియు సింగిల్స్ లో కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నారు. మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ బ్యాట్మెంటన్ విభాగంలో ఒక రజిత పథకం మరియు ఒక కాంస్య పథకం గెలుపొందారు, కానిస్టేబుల్ రమేష్ లాంగ్ టెన్నిస్ డబుల్స్ విబాగంలో రజిత పతకం మరియు సింగిల్స్ విబాగంలో కాంస్య పథకం గెలుపొందారు అదేవిధంగా రెజ్లింగ్ 70 కేజిల విభాగం లో కాంస్య పథకాన్ని సాధించారు, కానిస్టేబుల్ శ్రీ సంగ్రామ్ గారు రెజ్లింగ్ 72 కేజిల విభాగంలో కాంస్య పథకాన్ని గెలుపొందారు. ఈదేవిదంగా జాతీయ స్థాయి పోటీలో కూడా మంచి ప్రతిభను కనభరిచి తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ పేరును మార్మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధానపు ఎస్పి మహేందర్ మరియు జిల్లా సాయుద దళ డిఎస్పి రంగనాయక్ మరియు ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి మరియు ఆర్ఐ శైలేందర్ మరియు ఆర్ఎస్ఐ నరేష్ క్రీడాకారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేదిత మావోయిస్ట్ సిపిఐ పార్టీకి చెందిన ఇద్దరు దళ సభ్యులు లొంగుబాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ఒక ఏరియా కమిటీ సభ్యుడు మరియు ఒక ధళ సభ్యురాలు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగినది.లొంగిపోయిన మావోయిస్టు సభ్యులుమడివి ఉంగ నగేష్ తండ్రి జోగయ్య,26 సంవత్సరాలు,గొమ్ముగూడెం గ్రామం, పాలగూడెం జి పి,పామేడు పిఎస్, బీజాపూర్ జిల్లా,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం. ఏటీఎం, కలిమెల ఏరియా కమిటీ సమావేశం ఏఓబి ఎస్ జెడ్ సి, సిపిఐ మావోయిస్ట్.మడకం సుక్కి రోషిణి,తండ్రి సూలా,23 సంవత్సరాలు,పువర్తి గ్రామం, టెర్రామ్ పిఎస్,బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం,పార్టీ మెంబర్,కట్ ఆఫ్ ఏరియా కమిటీ–సిపిఐ మావోయిస్ట్.మడివి ఉంగ.నగేష్ 2015 లో ఆర్టీసీ పాలగూడెం,బాలల సంఘంలో చేరి అగ్రనాయకుల ఆదేశాల మేరకు ఇతను పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఇతనిపై 4 లక్షల రూపాయల రివార్డ్ కలదు.మడకం సుక్కి.రోషిణి 2018 లో పువర్తి ఆర్ పి సి బాలల సంఘంలో చేరి.ఈమె మావోయిస్ట్ పార్టీ అగ్రనాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగింది.గత కొంతకాలంగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి, కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూల్లే లక్ష్యంగా పనిచేస్తూ,ఏజెన్సీ ప్రాంత అభివృదిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి మడివి ఉంగ. నగేష్.మడకం సుక్కి.రోషిణి లు మావోయిస్ట్ పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగినది.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు::రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

**ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)**





శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ , మెదక్ జిల్లాలో ఎన్నికల నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభ పోటీలలో ప్రథమ స్థానంలో కొత్తపేట విద్యార్థి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం కొత్తపేట ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఓలంపియాడ్ ప్రతిభ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి షేక్ ఖలీల్ ను శనివారం సన్మానించారు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చిరంజీవిని అభినందించారు. హైదరాబాద్ లోని అనురాగు యూనివార్సిటీ లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 31 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఓలంపియాడ్ ప్రతిభ పోటీలలో విద్యార్థి షేక్ ఖలీల్ ప్రథమ స్థానం లో నిలిచాడు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బి. వేణుగోపాల్ రావు, దాసరి కృష్ణ హరి, చెట్పల్లి బాపురావు, ద్యావనపల్లి సురేందర్, గడికొప్పుల నరేష్, పద్మావతి, స్వప్న, గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన

**ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 1) య సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా ఆరవ రోజు శనివారం శ్రీ వాసవి మాతకు వివిధ పుష్పాలతో ఘనంగా లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని వాసవి మాత పారాయణాన్ని సామూహికంగా నిర్వహించారు. శ్రీ వాసవి మాతకు దేవాలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఆలయం ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాల ధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్యలు మాట్లాడుతూ మూడు పేదవాడు లేని విధంగా సూర్యాపేటలో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ మహోత్సవాలకు పెద్ద ఎత్తున సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాలుకు దాతలు సహకరించాలన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కోశాధికారి పోలా రాధాకృష్ణ, కక్కిరేణి శ్రీనివాస్, గుండా శ్రీధర్, బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్ ,వెంపటి శబరి, యామ సంతోష్ ,గుమ్మడవెల్లి శ్యాం, పైడిమరి కేశవులు, బోనగిరి విజయకుమార్, ఉప్పల గోపాలకృష్ణ, వంగవీటి రమేష్, మంచాల శ్రీనివాస్, వాసా కృష్ణ,మిట్టపల్లి రమేష్, తోట రమేష్, చిలుకల స్వాతి, శ్రీనివాస్, గుండా సుధా మాధురి, గుండా ప్రేమలత, కలకోట అనిత, తెడ్ల పల్లవి, మంచాల సరిత, ఈగ విజయలక్ష్మి,దేవరశెట్టి కవిత ,మిట్టపల్లి శ్రీదేవి, దేవరశెట్టి ఉమారాణి, బచ్చు దీపిక, తది తరులు పాల్గొన్నారు.

# శ్రీకంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టపాన లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్...

09/09/2024 సమ్మయ్య గౌడ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన గౌడ కులస్తులు
ప్రజా గొంతుక /కేసముద్రం/ ఫిబ్రవరి/ 1



కేసముద్రం ... ఇంటికన్నె గ్రామానికిలి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి)గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,50,116 (యాభై వేల నూట పద హార్లు రూపాయలు ) రూపాయల భారీ విరాళం ఇటీవల అందజేశారు.గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరగా శుక్రవారం శ్రీ సురమాంబ కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని జలాభిషేకం చేశారు. అనంతరం ఇంటికన్నె గౌడ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండాలని ఆ కంఠ మహేశ్వరుడిని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విరాళాధాత చిలువేరు సమయ గౌడను శాలువాతో సత్కరించి సన్మానించారు.అడిగిన వెంటనే స్పందించి భారీ విరాళం అందజేసినందుకు గాను గౌడ కులస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆ కంఠమహేశ్వరుడి ఆశీర్వాదం వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహా దారు సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్ కుమార్ ,చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ మరియు ఇంటికన్నే గౌడ కుల పెద్దలు, ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ,..

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఎస్ఐ సుదీర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్నతనం నుండి విద్యార్థులు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎస్సై చిట్నేని సుధీర్ రావు అన్నారు.శనివారం రాయికల్ పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 2024 -25 విద్యా సంవత్సరం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై సుధీర్ రావు హాజరై విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించి ఒలంపిక్ క్రీడాజ్యోతి వెలిగించి స్పోర్ట్స్ జెండా ఎగరవేశారు. అనంతరం హీలియం గాలితో నింపిన రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలి ఆటలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కృష్ణవేణి పాఠశాలలో చదువుతోపాటు అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నందుకు ముఖ్యంగా ఆటలు పిల్లల దేహానికి ఎంతో ముఖ్యమని దీనివల్ల జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని సంభోదించారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటమిను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణవేణి యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు,ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకొండ కృష్ణ (బంటి) కుల దురహంకార హంత్య ను తీవ్రంగా ఖండించిన

జాతీయ మానవ హక్కుల సంఘం కమిటీ సభ్యులు డా.దుర్గం ప్రభాకర్, డా ముల్లంగి జాకబ్ రాజు
జాటోత్ డేవిడ్ రాజు చార్లెట్ హెూం ఆనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 1) సూర్యాపేట



మున్సిపాలిటీ పట్టణ కేంద్రం మామిళ్లగడ్డ వారి నివాసంలో నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చార్లెట్ హెూం ఆనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు డా. దుర్గం ప్రభాకర్,నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా. ముల్లంగి జాకబ్ రాజు లు కుటుంబాన్ని దర్శించి తన భార్య భార్గవి నీ ఓదార్చారు.డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత్వపు విలువలు దిగజారి పోయి విపరీత ధోరణులు అలంకరించుకోవడం వలన ఇలాంటి దురాగతాలు సంభవిస్తున్నాయి అన్నారు. ఇటీవల గత నెల జనవరి 26న అత్యంత కిరాతకంగా హత్య గావింపబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటినీ కుల దురహంకారం తో హత్య చేయడం దుర్మార్గం అనీ హత్య కు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.వడ్లకొండ కృష్ణ సతీమణి భార్గవి తో మాట్లాడగా వారు గత మూడేళ్లుగా ప్రేమించున్నారని వడ్లకొండ కృష్ణ అలియాస్ బంటి కోట్ల భార్గవి 2024 ఆగస్టు 7న నరేకల్ దేవస్థానంలో వివాహం చేసుకున్నామని దీనిని జీర్ణించుకోలేని మా నాయనమ్మ బిక్షమమ్మ సోదరులు నవీన్ వంశీలు గతంలో నా భర్త కృష్ణను హత్య చేయడానికి పలుమార్లు ప్రయత్నించారని, మానవ మృగల్లా కుల దురహంకారం తో అతి కిరాతంగా హత్య చేశారాని, వారిని నేను ఎప్పటికి క్షమించను, చట్టం మీద నాకు నమ్మకం ఉందని వారికీ కఠిన శిక్ష వేయాలని ఆవేదన వ్యక్తం చేసింది.జిల్లా అధ్యక్షులు జాటోత్ డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.ఈ సంఘటపై వెంటనే దర్యాప్తు జరిపించి హత్య చేసిన వారిని అరెస్ట్ చేసిన సూర్యాపేట జిల్లా యస్. పి. మరియు డి. యస్. పి జి. రవి మరియు పోలీస్ శాఖ వారి సేవలు అభినందనీయం అనీ, పోలీస్ ప్రోటక్షన్ ఏర్పటు చేయడం పట్ల హార్షం వ్యక్తం చేశారు అన్నారు.ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ నాకు ప్రాణ భయం ఉందని, రక్షణ కల్పించి నన్ను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పంది మార్క్, ఏర్పుల క్రిస్టోఫర్, దారావత్ నాగు నాయక్, మయ్యా నరేష్, మయ్యా శ్వేత, పెరమళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు





# మాజీమంత్రి చేతుల మీదుగా.. సిప్ఎక్స్ మినరల్ వాటర్ బాటిల్స్ ప్రారంభం

పెద్దపులి నాగారం గ్రామంలో సిప్ఎక్స్ మినరల్ వాటర్ ప్రారంభంలి
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో చిట్టూరి సాయిప్రసాద్, తండ్రి చిత్తూరి.మూర్తి ఆధ్వర్యంలో సిప్ ఎక్స్ మినరల్ వాటర్ ని ప్రారంభించడం జరిగింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా... ఈ యొక్క వాటర్ బాటిల్స్ ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... బండారి.లింగంముదిరాజ్, దేశపగా కిష్టయ్య, నందు పల్లి కర్రె.రాజు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు శివకుమార్ గౌడ్, మరియు వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది. చిట్టూరి సాయి ప్రసాద్, మాట్లాడుతూ... వాటర్ బాటిల్స్ లీటర్ మరియు ఆఫ్ లీటర్ బాటిల్స్ 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలియజేయడం జరిగింది మరియు శుభకార్యాలకు ఇతర ఫంక్షన్స్ కి సపరేట్గా ఫోటోసు ఎడిటింగ్ చేసి ఇవ్వడం జరుగును ఎవరికైనా సిప్ఎక్స్ మినరల్ వాటర్ కావాలనుకునే వాళు ్ళ ఆర్డర్ ఇచ్చినట్లయితే ఎక్కడికైనా పంపిస్తాం అంటూ తెలియజేయడం జరిగింది.. కావాలనుకునే వాళ్ళు ఈ నెంబర్ కి కాల్ చేయవలసిన కోరుతూ...8309620108 నెంబర్ కి కాల్ చేయవలసిందిగా కోరుతూ.... మీ సాయి ప్రసాద్, మరియు చిట్టూరి.మూర్తి

# మార్కండేయ స్వామి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 1)



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు మార్త రాజ్ కుమార్, అర్చకులు మార్త పవన్ కుమార్,వంగరి సుధీర్ లు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం ఉంటుందని తెలిపారు ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి ,మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి, సామల మధుసూదన్,చిందం రవి, మార్కండేయ, మారపెల్లి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దామెర పరిధిలోని క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని అమ్మ నాన్న అనాధాశ్రమంలో అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరియు ప్రభుత్వ ఆసుపత్రులో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. చలమల కృష్ణారెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో కాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించినారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో చెలమల్ల కృష్ణారెడ్డి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానుల అండదండలతో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ముందుకు వెళుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి దూడ శ్రీనివాసరెడ్డి చెల్లమల్ల నర్సింహారెడ్డి గూడూరు వెంకటరెడ్డి సుర్గి నరసింహ గౌడ్ పాలకూర నాగరాజు బిట్టు సత్యనారాయణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



# దేశాయిపేట బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నివాసానికి వెళ్లి వారి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



:దేశాయిపేటలోని 12 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నివాసలకు వెళ్లి వారి యోగక్షేమలు అడిగి తెలుసుకొని అదే విధంగా చేతి గాయంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించి అనంతరం ఓ కుటుంబాన్ని పరామర్శించి మరియు జర్నలిస్ట్ సోదరుడు నివాసానికి ఆప్యాయంగా వెళ్లి పలుకరించి కార్యకర్తలకు అన్ని విధులుగా ఎటువంటి ఆపద వచ్చిన ప్రతి కార్యకర్తను కడుపునా పెట్టుకొని కాపాడుకుంటా అని అందరికి మనోధైర్యాన్ని ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమం లో 12 వ డివిజన్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నేడే ఛలో వరంగల్ బీసీ యుద్ధభేరి మహాసభ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1:



వరంగల్లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీ యుద్ధభేరి మహాసభకు మెదక్ జిల్లా బీసీ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి బీసీల ఐక్యతను చాటుకోవాలని జిల్లా బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ అన్నారు.బిసి ముద్దుబిడ్డలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ పెంచాలని , బీసీలకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను మరింత పెంచాలని ఉద్దేశంతో బీసీలను రాజకీయంగా ఎదగాలని వరంగల్లో బుధవారం బీసీ యుద్ధభేరి మహాసభ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీలు, పెద్ద ఎత్తున హాజరై బీసీల ఐక్యతను చాట వలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా బండారి గంగాధర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తెలియజేశారు.

# మాదిగల మహా యుద్ధభేరిని విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఫిబ్రవరి 1



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డబ్బులు, వేల గొంతుకల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్ల కాలంలో ఎంతోమంది అనగారిణ బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ, ఒంటరి మహిళ, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందని వెల్లడించారు. మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తూన్న సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డబ్బులు, వేల కొంతుకల మాదిగల మహాయుధ భేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ, అరికెల్ల దేవయ్య మాదిగ, మారెపల్లి నందం ,హరికెల్ల ప్రసాద్, పసుల ప్రవీణ్ కుమార్, దైనంపల్లి పాపయ్య, మారపల్లి మోహన్, రంగు బాబు, తల్లి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్, సుభాష్, మాదిగలు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు,వేల గొంతులను విజయవంతం చేద్దాం

ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని బొంరెడ్డి పల్లి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పియస్ మండల సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు,వేల గొంతులు కార్యక్రమం లో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మండల దళిత యువ శక్తి యువ జన సంఘం అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడి ఎస్సి వర్గీకరణనే లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పీబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు,వేల గొంతులను విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు,నాగని వెంకట్రాములు, ఉపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్,జిల్లా నాయకులు జంబు వెంకటయ్య,మార్కెట్ డైరెక్ట్ నాగని ఎల్లయ్య,అధికార ప్రతినిధి నల్ల మల్ల మొగులయ్య,సలహాధారులు బైండ్ల రాంచేందర్,సలహాదారులు నాగని బిచ్చయ్య,దగ్గుల సురేష్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బలిజసంగం అధ్యక్షులు చెంద్రయ్య,నాగరాజ్,కృష్ణ,అధ్యక్షులు రాఘవేందర్,అధికార ప్రతినిది శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు యాదగిరి,బిచ్చయ్య, రాంచేందర్,ప్రకాష్, వెంకట్,నరేష్,మురళి,రామ్, పాపయ్య,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సెంటర్ ద్వారా ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్)





శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఫామ్ హౌస్ పాలన- గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని,వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని,ప్రతిపక్ష నేతగా ఏడాది నుండి అసెంబ్లీ చూడలేదని,దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని, కెసిఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ ఆరోపణలు రావడంతో వారి అంశాలు పక్క దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య చేసుకుంటే,మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని,బిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే నైతిహా హక్కు లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కెసిఆర్ కుటుంబం దేశాన్ని విడిచి పారిపోయే పరిస్థితి అని,కెసిఆర్ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని కెసిఆర్ కుటుంబ పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రపంచంలోనే తప్పుడు వాగ్దానాలతో మోసపుచ్చారని ఇది జగమెరిగిన సత్యమని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రజలను నట్టేట ముంచిన పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ సంవత్సరం తర్వాతా బయటకు వచ్చి ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి రుసురుపోసుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు. అర్హులైన వారి లిస్టు ప్రజల ముందు పెట్టి, ప్రాధాన్యత క్రమంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నామని,విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని అని, టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవడం,7 స్థానాల్లో డిపాజిట్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.



# శభాష్ పల్లి లో వెంకట్రామిరెడ్డి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,శభాష్ పల్లి గ్రామానికి చెందిన, నాలుగు కుటుంబాలకు హార్థిక సహాయం చేసిన పాక్స్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం ఆరోగ్యంతో మరణించిన మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి అన్నగారు తన సొంత డబ్బులు, ఒక్కొక్క కుటుంబానికి కుటుంబానికి 5,000 వేల రూపాయల చొప్పున 15, 000వేల రూపాయలు ఆర్థిక సహాయం మరణించిన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. జోడు వెంకటేష్, రంగపల్లి నారాయణ, షేక్ హుస్సేన్ బి, మరియు పక్షవాతం వచ్చిన మస్కూరి సాయిలు కు 2,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యగారి యాదగిరి, జోడు సత్యనారాయణ, అయ్యగారి నర్సింలు, అయ్యగారి ప్రశాంత్, షాదుల్లా, గంట నర్సింలు, గంట షాదుల్, అయ్యగారి ఆంజనేయులు, అయ్యగారి బాలు, తదితరులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# నర్సాపూర్ లో సీఎం క్రికెట్ టోర్నమెంట్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1 :



మెదక్ జిల్లా. నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ లో ఏడవ రోజు రామ్ చంద్రపూర్ వర్సెస్ సుల్తాన్ లెవెన్ నర్సాపూర్ జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ కు నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికలే ఎజెండాగా నిన్నటి సభ

ఇచ్చిన హామిలపైన" జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దాట వేత మొగిలిగిద్ద మండలం పైన స్పష్టత ఇవ్వలేదు
లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రస్తావనే లేదు ఏదో మమః గా నిన్న రేవంత్ రెడ్డి పర్యటన
యెంకనోళ్ల వెంకటేష్"బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ " ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద కు నిన్న వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏదో మమః అన్నట్టుగానే జరిగిపోయింది. కానీ ముఖ్యమంత్రి స్థాయి వ్యకి ఒక నియోజకవర్గానికి వస్తున్నారంటే,అక్కడి ప్రజలు, వారు ఎదుర్కుంటున్న సమస్యల పైన,అభివృద్ధి, సంక్షేమాలపైన మాట్లాడతారని హామి ఇస్తారని ఎంతగానో ఆశిస్తారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్తేజపరిచారు కానీ నియోజక వర్గంలో చేయాల్సిన అభివృద్ధి పనుల విషయంలో మాట దాటవేశారు. ఈ రాష్ట్రానికి అత్యధిక మొత్తంలో రంగారెడ్డి జిల్లా నుంచి టాక్స్ తీసుకుంటున్న,ఇక్కడ మెరుగైన చికిత్స కోసం అత్యాధునిక హాస్పిటల్ లేదు ,మారుమూల గ్రామాలకు రహదారులు లేవు, వున్నా గుంతల. మాయం, ఉన్నత విశ్వవిద్యాలయాలు మండలానికో జూనియర్ కాలేజీ,,కొన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్ లు ఇప్పటికీ ప్రైవేటు బిల్గింగ్ లో నిర్వహిస్తున్నారు, వాటికి మోక్షం ఎప్పుడు అని ప్రశ్నించారుముఖ్యంగా సాగు నీటి కోసం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఊసే ఎత్తలేదు,షాద్ నగర్ లో రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి ఎప్పుడు?ప్రయాణికులు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుసా? మరీ ముఖ్యంగా,షాద్ నగర్ ఇండస్ట్రియల్ హబ్ గా ఎదిగింది,.కానీ అందులో కంపెనీ యాజమాన్యాలు చదువుకున్న స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారా అని ఎప్పుడైనా పరిశీలించారా అని పేర్కొన్నారు, మరీ ముఖ్యంగా మొగిలిగిద్ద మండలం యొక్క ప్రస్తావనే లేదు అని పేర్కొన్నారు,నిన్న జరిగిన ముఖ్యమంత్రి షాద్ నగర్ పర్యటన తమ గొప్పల కోసం,కాంగ్రెస్ నాయకుల సంతృప్తి కోసం జరిగిందే తప్పా,ప్రజా ప్రయోజనాలకోసం కాదని తెలిపారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



23 వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇల్లందుల బిక్షపతి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుడు నీలం రాజ్ కిషోర్,భద్రయ్య,రాజయ్య,శ్రీనివాస్,ఉపేంద్ర,మమత,పద్మ,పావని,భవాని తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్టర్ ను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన డి.ఎస్.పి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్



)కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్టర్ గా నియమితులైన ప్రొఫెసర్ రామచంద్రం సార్ ని కలిసి శుభాకాంక్షలు తెలియపరిచి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు రొడ్డ.మురళికృష్ణ,సిలువేరు.రవి, సిలివేరు మల్లిఖార్జున్,హన్మకొండ జిల్లా డి.ఎస్.పి నాయకులు కొట్టే.యోసేపు,ఎర్ర.ప్రసాద్ మరియు భూపాలపల్లి జిల్లా డి.ఎస్.పి నాయకులు మంద.రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులే మూలమన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎస్.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన "శ్రీ వేదంతా పబ్లిక్ స్కూల్" వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, శ్రీధర్ , ఆర్.కె.సింగ్ , సురేష్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.....విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అంతేకాక విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ తక్షణ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేతాసింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యుద్ధభేరి మహాసభకు ఏపూరి సోమన్న ఆహ్వానించిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1 :



వరంగల్ లో జరగనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభకు ప్రజా గొంతుక గాయకుడు ఏపూరి సోమన్న గారిని ఆహ్వానించిన బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్.ఈ కార్యక్రమంలో మాలాల మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మల మైసన్న, బండారి సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

# అమరవాది యాదయ్యకు నివాళు లర్పించిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలం శాఖాజిపురం గ్రామానికి చెందిన అమరవాది యాదయ్య ఆత్మీయ సంతాప దినం సందర్భంగా శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి శాఖాజిపురం గ్రామానికి వెళ్లి అమరావతి యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జైపాల్ రెడ్డి,పోలగోని బిక్షమయ్య, కొండలు,రమేష్,రాము, ఇస్తారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి పోచమ్మకు నివాళు లర్పించిన ఎంపీడీవో

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలం ధూళికట్ట పంచాయతీ సెక్రెటరీ ఆరెపల్లి పున్నమయ్య మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు రాచర్ల హరిబాబు పాపారావు సురేష్ మసిరుద్దిన్ శివకుమార్ లు ఉన్నారు

# దంతాన్ పల్లి లో ఘనంగా మార్కండేయ జయంతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతాన్ పల్లి పద్మశాలి సంఘం తరుపున ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు గజేంద్రుల నర్సింలు,రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దుర్గం ఆంజనేయులు,ఉపాధ్యక్షులు గడ్డం నరేష్,సెక్రెటరీ గజేంద్రుల శంకర్,కుల సభ్యులు నాంచారి శంకరయ్య,గడ్డం నాగభూషణం,గజేంద్రుల శ్రీనివాస్,గజేంద్రుల కృష్ణ, గజేంద్రుల వినయ్,పెంటకాడి నర్సింలు మరియు మహిళలు గడ్డం ఎల్లవ్వ గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడికి తీర్చడానికి తగు జాగ్రత్తలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1 :



మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా రాబోవు వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా గ్రామాలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురుంచి శభాష్ పల్లి , దొంతి గ్రామాలను ఆర్డబ్ల్యూఎస్ డిఈ , మండల పంచాయతీ అధికారి గారూ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామాలను సందర్శించి రాబోవు రోజులలో నీటి ఎద్దడి రాకుండా సూచించుటకు తగు సూచనలు తెలియజేయడం జరిగింది.

# సుల్తాన్పూర్ లో మంచి నీటిపై స్పెషల్ డ్రైవ్

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ఎంపీడీవో భాస్కరరావు మంచినీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటికి ఇబ్బందులు కలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు వీరి వెంట ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ కార్యదర్శి శివ కుమార్లతోపాటు పంచాయితీ సిబ్బంది ఉన్నారు

# గ్రామస్థాయి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి సీఐ ప్రవీణ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ /ప్రతినిధి ప్రసాద్:





క్రీడలు మానసిక ఉల్లాసాంతోపాటు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను నిర్వహించారు. సీనియర్ క్రీడాకారులు కీర్తిశేషులు బొడ్డు విల్సన్,బొడ్డు స్కిలబ్ క్రీడాకారులకు ఈ సందర్భంగా నిమిషం పాటు మౌనన్ని పాటించి,నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నర్సింహారావు లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మనిషి కి ఆరోగ్యాన్ని ఇస్తూ క్రమశిక్షణ నేర్పుతుందన్నారు గ్రామీణ క్రీడలు యువతకు ఐకమత్యాన్ని నేర్పుతూ చెడు వ్యసనాలకు పోకుండా చూస్తుందన్నారు ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఇలాంటి క్రీడలను ఆడుతూ మానసిక ప్రశాంతతో ఉజ్వల భవిష్యత్తును ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి అజిత్ రెడ్డి, కొలిపాక గణేష్, సతీష్ పాత పల్లి సతీష్,సీనియర్ కిడాకారులు ఎస్సై రణధీర్ రెడ్డి,ఇసంపల్లి రమేష్, మహమ్మద్ ఇస్మాయిల్, సొల్లేటి అమర్ రెడ్డి, కొలిపాక శ్రీను, బొడ్డు లెనిన్, కందుకూరి అనిల్, బొడ్డు ప్రదీప్, బొల్లెడ్ల పాపిరెడ్డి, మహమ్మద్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 1 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,గూడూరు గ్రామంలో గల గురు పీఠం లో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శివంపేట గ్రామానికి చెందిన వంజరి కొండల్ కి తన వ్యాపార అవసరాలకు నిమిత్తం ఫ్రిజ్ నీ అందించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన ముద్దగల రాజు కు కుట్టుమిషన్ అందించడం జరిగింది.. ఈ సందర్భంగా గురు పీఠం వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయ వాది జిన్నారం పెద్ద గౌని శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మానవ జన్మ అనేది అత్యంత పవిత్రమైనదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గురు పీఠంలో నిర్మించే సాయిబాబా, దత్తాత్రేయ పంచాయతనము మందిరాలను ఆధ్యాత్మిక శోభను ప్రజలందరికీ అందజేయాలని ఉద్దేశంతో నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.





# కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం బురాహన్మియాపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడం తో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దామోదర్ రెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర రెడ్డి దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచ్ లు సింధూజ, వేంకటేశ్వర రావు, వామన్ రావు పర్షరాములు గౌడ్ తిరుపతి గౌడ్ సుధాకర్ రెడ్డి, వేంకటేశ్వర రావు, రంగు శ్రీనివాస్, వెంకటేష్, పుల్లారావు, వేంకటేశ్వర రావు, రాజనర్సయ్య, భూమేష్, అమ్ముల రమేష్, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజా గొంతుక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# ఘనంగా శ్రీ శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం మరియు ఇంప్యాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట సక్సెస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో లిశ్రీ శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు వేద బ్రాహ్మణోత్తములచే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్ జిల్లా పద్మశాలి కులభందువులకు అందరికీ పేరు పేరునా మార్కండేయ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్ముందు జరిగే సంఘా సేవా కార్యక్రమాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి కోరారు.ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట సక్సెస్ ఫౌండర్ ప్రెసిడెంట్ పున్న వెంకన్న మాట్లాడుతూ భక్త మార్కండేయ మహర్షి 16 సంవత్సరాల యుక్త వయసులోని మహాశివునికై ఘోర తపస్సు చేసి మృత్యుంజయుడుగా వరం పొంది యముని జయించిన చిరంజీవి అట్టి మహనీయుని జీవితం నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. ఈ కార్యమంలో ఉపాధ్యక్షులు యెల్లె సత్యనారాయణ ,ఐటీపముల శ్రీనివాస్ , బి సి సంఘం జిల్లా నాయకులు చలమల నరసింహ , వీపూరి సుదర్శన్ ,మీర్యాల రాధాకృష్ణ గారు,చిలువేరు గోవర్దన్ , చిలువేరు నరసింహ గారు మహిళా విభాగం అధ్యక్షురాలు కనుకుంట్ల శారదా దేవి , అప్పం వరూధిని ,దుస్స శోభ , కనుకుంట్లా అరుణోదయ సాగర్,పులిపాటి వెంకటేశ్వర్లు ,దేవులపల్లి శ్రీనివాస్ , దుస్సా లక్ష్మి నారాయణ, భీమనపల్లి వేంకటేశ్వర్లు , భారత రామనాధం , చిటిపోలు వెంకట రమణ,మిర్యాల సుధాకర్ , మిట్టకోల యుగంధర్, కొంగరి ఉపేందర్,పోశం శివ, బూర రవి,యెన్నం ఉమాశంకర్,బాల్నే క్రాంతి,యలగందుల నాగేశ్వర్ రావు, జెల్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు... వేల గొంతులు సభను జయప్రదం చేయండి

లక్షల డప్పులు వెల గొంతులు కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారేమంద కృష్ణమాదిగకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారే ప్రజా గొంతుక ఫిబ్రవరి 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండలంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుల కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని ఆ సంఘం మండల అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు కోరారు. శనివారం నాడు అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా లక్షల డప్పులు వెల గొంతులు కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ. మంద కృష్ణమాదిగకు పద్మ శ్రీ అవార్డు రావడం సంతోషంగా ఉందని,కమిటీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వర్గీకరణ సాధన కోసం భారీగా చేపట్టిన లక్ష డప్పులు,వేల గొంతులు కార్యక్రమం ఎమ్మార్పీఎస్ పోరాట ఉద్యమంలో మరోసారి చరిత్రలో చిరస్థాయిగా నిలవబోతుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు గంటా వేంకటేశ్వర్లు,పిడియాల వేంకటేశ్వర్లు,కత్తి కాంతారావు,రావూరి వీరయ్య,చాపలమడుగు వేంకటేశ్వర్లు,రాయల పుల్లారావు,రామరాజు,లక్ష్మణరావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదమ్మ తల్లి దేవత ఆలయానికి పూజ సామాగ్రి, పాత్రలు, వితరణ

:-పూజారులకు పూజ సామాగ్రి అందించిన ఆకుతోట రామస్వామి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 01:-



కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన నూతనంగా నిర్మించిన ఈదమ్మ తల్లి దేవత ఆలయానికి కొల్లాపూర్ స్థానిక నివాసి ఆకుతోట రామస్వామి పూజ సామాగ్రిని (పాత్రలు) దేవాలయ పురోహితులకు మరియు ఆలయ కమిటీ సిబ్బందికి అందించడం జరిగింది. ఈనెల 31 వ తారీకు రోజున ఈదమ్మ తల్లి దేవత నూతన విగ్రహాన్ని పూనం ప్రతిష్ఠించిన సందర్భంగా ఈ కార్యక్రమంలో తమవంతుగా ఆకుతోట రామస్వామి కుటుంబ సభ్యులు సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు పూజ సామాగ్రి (పాత్రలు) అందించడం జరిగింది. అనంతరం బ్రాహ్మణుల శాస్త్రోక్తంగా ఈదమ్మ తల్లి దేవత దైవ దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆకుతోట రామస్వామి మాట్లాడుతూ కొల్లాపూర్ శివారులో ఉన్న ఎంతో ప్రసిద్ధిగాంచిన మహిమలు గల తల్లి ఈదమ్మ తల్లి దేవాలయానికి ప్రతి సంవత్సరము మాకు మా కుటుంబ సభ్యులకు ఉన్న వాటిలోనే కొంత భాగము ఈదమ్మ తల్లి దేవాలయానికి తమ వంతుగా సహాయము అందిస్తున్నాము. ఈ పుణ్య కార్యక్రమంలో మేము పాలుపంచుకోవడం మా కుటుంబ సభ్యులకు మాకు ఎంతో ఆనందంగా ఉంటుంది అని ఆ తల్లి దీవెనలు మాకు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈదమ్మ తల్లి దేవత ఆలయానికి దైవదర్శనం కొరకు చుట్టూ పక్క గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు, అభిమానులు తరలిరావడం తో ఆలయ ప్రాంగణం సందడి గా మారింది.

# మాదిగల మహా యుద్ధభేరిని వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు గొర్రె ప్రవీణ్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల కేంద్రంలోని ఖిలా పెట్రోల్ పంప్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు గొర్రె ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డప్పులు,వేల గొంతుకల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొర్రె ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్ల కాలంలో ఎంతోమంది అనగారిణ బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ, ఒంటరి మహిళ వితంతువులకు,వికలాంగులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందని వెల్లడించారు. మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తూన్న సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డబ్బులు,వేల కొంతుకల మాదిగల మహాయుధ భేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రె చేరాలు,మైదం అశోక్,కంపల్లి రాజు,నద్దునూరి గణేష్,నల్లిగంటి చింటూ,పృధ్వి,భాస్కర్,అశోకు,కిరణ్,కంజర్ల విజయ్ యాకర బాబు మాదిగలు పాల్గొన్నారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్నిఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాద్యాయులుగా టి.సౌజన్య,ఎంఈఓ గా ఏ.అర్జున్,డిఇఓ గా వై.సాత్విక్,జడ్పీ సీఈవో గా సిద్దార్థ,కలెక్టర్ గా కె.సాయిచరణ్ లు వ్యవహరించగా ఉపాధ్యాయినీఉపాధ్యాయులుగా 9వ,10వతరగతివిద్యార్థులుఅన్నితరగతులకుపాఠాలుబోధించారు. ఉపాద్యాయులుగాబోధించినవారిలోప్రథమబహుమతిడి.రేఖ(మ్యాథ్స్),ద్వితీయబహుమతిఏ.సింధు,తృతీయబహుమతియం.రేష్మ(సోషల్గెలుచుకున్నారు. గెలుపొందినవిద్యార్థులనుపాఠశాలప్రధానోపాధ్యాయులుడా.నాగారాణి,సీనియర్ఉపాద్యాయులుకే.వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయినీ,ఉపాద్యాయులందరూఅభినందించారు.

# రేగులకుంట చెరువును పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 1 (ప్రజాగొంతుక): చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ కాలనీలో గల రేగుల కుంట చెరువు సుందరికరణలో భాగంగా భాగంగా రూ.60 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టనున్న యూజీడీ పైప్ లైన్ నిర్మాణ పనులను శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపడుతున్నామని , మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేసి చెరువును పునరుద్ధరణ చేసిన శుభసందర్భంగా చెరువు లో మురుగు నీరు కలవకుండా 60 లక్షల రూపాయలతో చెరువు చుట్టూ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సందీప్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మారుమూల తండాలో మెరిసిన కుసుమాలు

ప్రజా గొంతుక న్యూస్ నర్మట//. జనగామ జిల్లా నర్మెట్ట మండలం మండల విద్యాశాఖ నర్మెట్ట ఆధ్వర్యంలో ప్రజ్ఞోత్సవం 2025 ఆగపేట మండల ప్రజా పరిషత్ పాఠశాల వేదికగా సభాధ్యక్షులు విద్యాశాఖ అధికారి ఎంఈఓ ఐలయ్య, ముఖ్య అతిథి గా నర్మెట ఎస్సై నైనాల నగేష్ హాజరయ్యారు. సుమారు 30 పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు లలో జరిగిన వివిధ రకాల పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ రాళ్లబాయ్ తండా పాఠశాల పిల్లలు అన్ని రకాల పోటీలలో పాల్గొని డ్రాయింగ్ లో మొదటి బహుమతి, మ్యాథమెటిక్స్, క్విజ్, పోటీలో మొదటి బహుమతి, సోలో సాంగ్ పోటీలో ద్వితీయ బహుమతి ఇంగ్లీష్ స్పీచ్ పోటీలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య మాట్లాడుతూ పిల్లలను కొంచెం ఈ దశలో ప్రోత్సహించాలి కానీ వారు ఎంతటి శిఖరాన్ని అయినా అవరోదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ రాళ్లబోయి తండా ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య ఉపాధ్యాయుడు వీరన్న మరియు పిల్లలు సాయి చరణ్ తేజస్విని అక్షయ అశ్విని అవంతిక శ్రీ వన్ సహస్ర సుశాంత్ పాల్గొన్నారు.




# ఆటో కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన గుంటిపల్లి శ్రీనివాస్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి మండల నాయకులతో కలిసి శ్రీనివాస పార్థివ దేహానికి పూలమాలలు వేసి ,కుటుంబాన్ని పరామర్శించారు .మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తెలియజేసి, కార్మికుడి కుటుంబాని ఆదుకుంటామని తెలియజేశారు. బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాత్మాచారి, జిల్లా సందీప్, ఎద్దు హరీష్, అల్వాల ఎల్లయ్య, హరికృష్ణ, నరేష్ ,యాదగిరి, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.